క్లుప్తంగా

బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా వనం అంజయ్య



రామన్నపేట: బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా రామన్నపేటకు చెందిన వనం అంజయ్యను నియమిస్తూ సోమవారం కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన నియామకం పట్ల పార్టీ జిల్లాకార్యదర్శి తాటిపాముల శివక్రిష్ణ, మండలపార్టీ అధ్యక్షుడు బండ మధుకర్‌రెడ్డి, దావనూరి వెంకటేశం, ముగ్గు నర్సింహ హర్షం వ్యక్తం చేశారు.

ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా ఇంజ మహేష్

రాజాపేట : మాదిగ ఉద్యోగ సమాఖ్య (ఎంఈఎఫ్) జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని కాలువపల్లి గ్రామానికి చెందిన ఇంజ మమేష్‌ను నియమిస్తూ సోమవారం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న అసోసియేషన్ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో కిరాణం అసోసియేషన్ కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా కాంసెట్టి వెంకటేష్‌గుప్త, ప్రధానకార్యదర్శిగా లింగాల లింగస్వామిగౌడ్, సభ్యులుగా తడకమల్ల శ్రీనివాస్, రమేష్, కృష్ణమూర్తి, ప్రభాకర్, ఊప్పల కృష్ణ, మహేందర్‌రెడ్డి, వెంకటనర్సయ్య, శ్రీను, నర్సింహ, రాజు, వెంకన్న ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గోశిక సత్యనారాయణ, చంద్రారెడ్డి, కాంసెట్టి చంద్రశేఖర్, ఢిల్లీ శంకర్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్స్ యూనియన్..



సిద్దులు గౌడ్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో జై హనుమాన్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అ ధ్యక్షుడిగా గోరేటి రా ములు, గౌరవ సలహాదారులుగా ఎస్.కె.మన్సూర్‌పాషా, అధ్యక్షుడిగా క్లోం సిద్దులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తుమ్మల ఇస్తారి, ఉపాధ్యక్షులుగా నర నాగరాజు, ఆకుల శ్రీనివాస్, ప్రధా న కార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీను, సహా య కా ర్య దర్శులుగా మల్లె బోయిన బాబు, నల్లమాస శ్రీను, కోశాధికారిగా తాళ్లపల్లి పాండు, ప లువురిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

చేతరాశి అంజయ్యకు సన్మానం

మోత్కూరు : ఇటీవల పుడమి రత్నం సేవా పురస్కారం అందుకున్న బుజిలాపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చేతరాశి అంజయ్యను సోమవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.లక్ష్మినర్సింహ్మారెడ్డి, మండల శాఖ అధ్యక్షులు మెట్టు మంగేష్, ఒ.సత్యనాథ్, ఉపాధ్యక్షుడు ముప్పా వెంకట్‌రెడ్డి, కోశాధికారి బుస్సా రవి, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడు మచ్చగిరి, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, హైమద్, రంగయ్య పలువురు నాయకలు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన



బీటీరోడ్డు పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర, ఏఈ సురేష్, నాయకులు లక్ష్మినర్సింహ్మారెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్, పురుగుల వెంకన్న, బొల్లేపల్లి వెంకటయ్య, కూరెళ్ల శ్రీరాములు, లెంకల వేణు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సుంకిశాల పరమేష్ ఇటీవల మృతి చెందాడు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానన్నారు. అనంతరం మండలంలోని గోకారం గ్రామానికి మాజీ ఎం పీపీ నూతి రమేష్ మాతృమూర్తి అండాలు దశదిన కర్మలో పాల్గొని నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహా, శ్రీనివాస్, గరిసె రవి, సత్తిరెడ్డి, పలుసం సతీష్, కిష్టయ్య, సుక్క ముత్యాలు నర్సింహ పాల్గొన్నారు.

ఇళ్లు ఇచ్చారు.. వసతులు మరిచారు

- డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో మౌలిక వసతులు కరువు
- పారిశుద్ధ్యం అస్తవ్యస్తం.. విజృంభిస్తున్న దోమలు
- నీటి సమస్యకు తోడు కరెంటు కష్టాలు
- గత నెల 6న ప్రజావాణిలో వినతిపత్రం అందజేసిన లబ్ధిదారులు
- అయినా పట్టించుకోని అధికారులు



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం

ఆత్మకూరు(ఎం): గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయంలో కనీస వసతులు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రంలో 100 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దీంతో 2020 ఆగస్టు 8న అప్పటి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయితే ఇందులో 48 ఇళ్లను మాత్రమే నిర్మించారు. ఈ ఇళ్ల నిర్మాణ సముదాయాన్ని 2023 మార్చి 1న ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించారు. ఇళ్ల కోసం సుమారు 155 మంది దరఖాస్తు చేసుకోగా లాటరీ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలను అందచేశారు. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతులు లేకపోవడంతో ఇళ్లలోకి రావడానికి ఎవరు ఆసక్తి చూపడం లేదు. కనీస సౌకర్యాలు లేక 48ఇళ్ల సముదాయంలో 15మంది లబ్ధిదారులే నివాసం ఉంటున్నారు. వసతులు లేకపోవడంతో ఇళ్లలోకి వచ్చిన వారుసైతం తిరిగి వెళ్లిపోతున్నారు. ఇళ్లు మంజూరైనందుకు సంతోషమే కానీ అక్కడ ఉండలేని పరిస్థితులు నెలకొన్నాయని లబ్ధిదారులు వాపోతున్నారు.

సమస్యల తిష్ట..

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు తిష్ట వేశాయి. డ్రైయినేజీ పైప్ లైన్ లేక పోవడంతో బాత్‌రూమ్‌లను వినియోగించుకోలేని పరిస్థితి నెలకొంది. రక్షిత మంచినీటి ట్యాంక్ మెయిన్ గేట్ వాల్వ్ కిలో మీటరు దూరంలో ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పంచాయతీ ఆధ్వర్యంలో చెత్త సేకరణ చేయక పోవడంతో ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని రోగాలబారిన పడుతున్నామని, వీధి దీపాలు సరిగా లేక పోవడం రాత్రి వేళల్లో బయటకు వెళ్లలేని పరిస్థితి ఉందని తేళ్లు, పాములు సంచరిస్తున్నాయని పలువురు వాపోతున్నారు.

అధికారులకు విన్నవించినా..

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో తహసీల్దార్ , ఎంపీడీఓ కార్యాలయాల ముందు ఆందోళన కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామ సభల్లో ఎంపీడీఓకు , పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేకుండా పోయింది. దీంతో గత నెల 6న కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో లబ్ధిదా రులు వినతి పత్రం జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్‌కు వినతిపత్రం అందజేశారు. అయితే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి నివేదిక ఇవ్వాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించిన ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించడానికి ఎవరూ రాలేదని ఇళ్ల లబ్ధిదారులు వాపోతున్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు విన్నవించిన తామ గోడును పట్టించుకోవడం లేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో సమస్యలు తిష్ట వేశాయి. డ్రైనేజీ సక్రమంగా లేక పోవడంతో మురుగు నీరు నిల్వ ఉంటుంది. వీధి లైట్లు కూడా లేవు. రాత్రి వేళల్లో పాములు, తేళ్లు సంచరిస్తుండడంతో బయటికి వెళ్లాలంటే భయమేస్తోంది. సమస్యలు పరిష్కరించాలని అధికారులకు విన్నవించిన ఎవరూ పట్టించుకోవడం లేదు.

– ఎలిమినేటి శోభ, గృహిణి

ప్రజావాణిలో ఫిర్యాదు చేశాం



డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గత నెలలో కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశాం. అయినా ఇటువైపు అధికారులు ఎవరూ రాలేదు. మా సమస్యలను పరిష్కారం చూపాలని ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా ఫలితం లేకుండా పోతోంది.

– గర్దాసు లింగయ్య.

ఆదేశాలు రాలేదు



డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎదుర్కొటున్న సమస్యలపై కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వాణిలో వినతి పత్రం అందచేసిన విషయం పత్రికల్లో చూశాను. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మాకు ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి ఆదేశాలు రాలేదు.

– రాములు నాయక్, ఎంపీడీఓ

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో సోమవారం మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలను వైభవంగాం నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీ భద్రావతి భావనారుషి స్వాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగందర్ రెడ్డి, బాతరాజు బాల్ నర్సింహ, గరిసె రవి, పలుసం సతీష్,ఏర్పుల వెంకటేశం, ఎస్కె రసూల్, నీరజ వెంకటేశ్వర రెడ్డి, పులిపలు పుల రాములు, కృష్ణ మూర్తి పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవం

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరం వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తిగుళ్ల రామమూర్తిశర్మ, చలివేదుల రామకృష్ణప్రసాద్ శర్మలు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, పుస్తకాలు, ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేశారు. మోంటిసోరి పాఠశాల విద్యార్థులతో రామాయణ నృత్య సహిత కథాగానం, పబ్బోజు శోభారాణిచే మంగళ నీరాజన భజన, గీతాలాపన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఉప్పల రమేష్, భక్తులు నంగునూరి రాజేశ్వర్, సోమయ్య, సత్యనారాయణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

భువనగిరి : పట్టణ పరిధిలోని శ్రీ సంతాన నాగేంద్ర స్వామి, శ్రీ త్రిశక్తి మహాగాయత్రి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విఠల్‌శర్మ, చందుపట్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ రాధాకృష్ణమూర్తి, శ్యాంసుందర్‌రావు, భాస్కర్‌రావు, సత్యనారాయణ, కాచరాజు విజయలక్ష్మీ, రాజేశ్వర్‌రావు, విశ్వేశ్వర్‌రావు, శ్రీనివాస్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

యాదగిరిగుట్ట: పట్టణంలోని పద్మశాలీ సంఘం భవనం ఆవరణలో శ్రీభక్త మార్కండేయ ఆలయ నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేష్, ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, ఎర్రగుంట్ల చంద్రశేఖర్, వెంకటేష్, మెరుగు మధుసూధన్, భాస్కర్, కుసుమ రాజు, గుర్రం వసంత, గోర్ల జ్యోతి, భీమనపల్లి లక్ష్మీనారాయణ, మెరుగు అనిల్‌బాబు, మిర్యాల కృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డప్పులు పంపిణీ

వలిగొండ : మండలంలోని టేకులసోమారంలో డప్పు కళా బృందం సభ్యులకు చేగూరి మల్లేశం సహకారంతో సోమవారం డప్పులు ,టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేశం టీమ్ సభ్యులు, డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వసంత పంచమి వేడుకలు



రామన్నపేట : వసంత పంచమి వేడుకల్లో పాల్గొన్న వివేకానంద హైస్కూల్ విద్యార్థినులు



చౌటుప్పల్ : ట్రినిటీ స్కూల్‌లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న చైర్మన్ కృష్ణారావు



యాదగిరిగుట్ట : శ్రీగౌతమి ఉన్నత పాఠశాలలో..

రామన్నపేట : మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను కనులపండువగా నిర్వహించారు. ప్రత్యేక వేదికలపైన సరస్వతీదేవి పూజను నిర్వహించారు. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు తమ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కృష్ణ వేణి, వివేకానంద హైస్కూల్‌లో చిన్నారులు సరస్వతీదేవి అలంకరణలో అలరించారు. వేడుకల్లో కరస్పాండెంట్‌లు తిరుగుల మల్లికార్జున్, గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శంకర్, మల్లేశం, అస్మా పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలోని పలు పాఠశాలల్లో వసంత పంచమి వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలల్లో సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆయా పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో ఉపాధ్యాయులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : వసంతపంచమిని పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ట్రినిటీ స్కూల్‌లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల, సమన్వయకర్తలు శివరాణి, శ్రీదేవి, మంజుల, జ్యోతి, కొండమ్మ, లోవకుమారి, సుమలత, స్వరూప, భార్గవి, శ్రీవాణి, నీరజ, స్వప్న, అంజలి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు. అంబిటస్ పాఠశాలలో వసంతపంచమి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ కె.జైపాల్‌రెడ్డి, నిర్వాహకుడు పి.శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో సోమవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. బ్రిలియంట్ స్కూల్, సరస్వతి విద్యాలయాల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పంజాల నర్సయ్య, పావని కోటేశ్వరి పాల్గొన్నారు.

‘ఫార్మసీ’ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



భువనగిరి : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలోని యూనిటీ ఫార్మసీ కళాశాల 2012–14 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు సోమవారం ఘనంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని ఆటపాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం తమకు బోధన చేసిన గురువులకు సన్మానం చేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ ప్రభాకర్, డైరెక్టర్ సోమచంద్, గోవర్ధన్‌రెడ్డి, ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ ఎంఎస్ సరిత, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఏఓ సునిత, హెచ్‌ఓడీ సురేష్, అధ్యాపకులు మహేష్, సోమరాజు, మహేందర్, అనుష, రాధా, లత, సంపత్, భరత్, నాగరాణి, యమున తదితరులు పాల్గొన్నారు.

మార్కండేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన



భూదాన్‌పోచంపల్లి : పూజలు నిర్వహిస్తున్న మహిళా భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తలు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం శివ పంచాయతన యజ్ఞం, సీతారామచంద్రస్వామి పూజ, హనుమాన్ అభిషేకం, నవగ్రహ పూజలు నిర్వహించారు. ఆయా పూజా కార్యక్రమాల్లో దేవాలయకమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, సహాయ కార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం , నక్క రాంచంద్రం, ఆటిపాముల నాగేశ్, పెండెం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష, చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు భారత వాసుదేవ్, కుడికాల రాంనర్సింహ, మిర్యాల భానుచందర్, ముస్కూరి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీశివభక్త మార్కండేయస్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతిపూజ, స్వస్తివచనం, ధ్వజారోహనం, శాంతిహోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ప్రధాన కార్యదర్శి గోశిక భావనాఋషి, ఉపాధ్యక్షుడు గంజి వెంకటేశం, కోశాధికారి సుంచు రాజు, ప్రతినిధులు పూర్ణచందర్, జనార్దన్, యాదగిరి, శ్రీలత, రామకృష్ణ, హరికృష్ణ, ధర్మకర్తలు, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



చౌటుప్పల్ : ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు




మోత్కూరు : నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

చౌటుప్పల్ : కేంద్ర బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజానీకానికి మేలు చేకూర్చేలా బడ్జెట్ ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పన, నాయకులు పోలోజు శ్రీధర్‌బాబు, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, చినుకని మల్లేశం, ఊడుగు యాదయ్య, కడారి అయిలయ్య, కాసుల వెంకటేశం , భాస్కర్, వంశీ, గౌతం, రవి, దశరథ, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పార్లమెంటులో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, జిల్లా నాయకులు కొణతం నాగార్జున్‌రెడ్డి, ఏనుగు జితేందర్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, పట్టణ నాయకులు చేకూరి మల్లేషం, కందుకూరి ప్రకాష్, జినుకల దశరథ, నల్ల మాశిరెడ్డి, మధు, సోమేశ్వరి, యేశబోయిన రమణ తదితరులు పాల్గొన్నారు.

మహా ప్రదర్శనను విజయవంతం చేయాలి



యాదగిరిగుట్ట : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతుకల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి మాదిగ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సోమవారం లక్ష డప్పులు– వేల గొంతుకల ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు లక్ష్మీనారాయణ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్, సుంచు ప్రేమ్, ఎమ్మార్పీఎస్ గోపి నాగరాజు, రాజు, బొల్లారం నాగరాజు, పులెపాక విష్ణు, బొల్లారం నగేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : లక్ష డప్పులు– వేల గొంతుకలు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బోయ లింగస్వామి, బోయ రామచంద్రం, శ్రావణ్, నర్సింహ, యాదయ్య, శ్రీనాథ్, వెంకటేష్, రాము, లింగస్వామి, నర్సింహ, కృష్ణ, శ్యామ్, సుధాకర్ పాల్గొన్నారు.

వలిగొండ : ఈ నెల 7న హైదరాబాద్ లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న లక్ష డప్పులు– వేల గొంతుకల మహా ప్రదర్శను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పల్లెర్ల రామచందర్ మాదిగ, దుబ్బ దానయ్య మాదిగ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మహా ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సలి గంజి భిక్షపతి మాదిగ, పోలేపాక శంకర్ మాదిగ, పొట్టోల్ల రామనర్సు మాదిగ, జేరిపోతుల మల్లేష్ మాదిగ, చిట్యాల జాంగిర్ మాదిగ, వెంకటిగల్ల మహేష్ మాదిగ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పుల –వేల గొంతుకల మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సూరారం రాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు పోలేబోయిన లింగయ్య, ఇటికాల చిరంజీవి, బాలెంల విద్యాసాగర్, సైదులు , మలేష్, బాలెంల నరేష్, జీవన్ ,ఆంజనేయులు పాల్గొన్నారు.

రామన్నపేట : ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు– వేల గొంతుకల మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను సోమవారం పట్టణ కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నోముల చిరంజీవి, మల్లయ్య, సుక్క శ్రవన్ కుమార్, రవిందర్, విష్ణు, మేడి రాజు, మేడి ఆంజనేయులు, లక్ష్మన్, సుదర్శన్ పాల్గొన్నారు.

డప్పుల బహూకరణ

మండలంలోని పల్లివాడ గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ సభ్యులకు సోమవారం సింగిల్‌విండో డైరెక్టర్ కల్లూరి సైదమ్మ నగేష్ 10 డప్పులను బహూకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జనపాల లక్ష్మణ్, మల్లేశం, నరసింహ, మేడి నరసింహ, మల్లయ్య, శ్రీనివాస్, సుక్క యాదయ్య, చంద్రయ్య, మల్లయ్య, తోటకూరి దుర్గేష్, బొంగు గణేష్, నరసింహ పాల్గొన్నారు.

పోచంపల్లికి టూరిజం బస్సులు నడపాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పర్యాటక కేంద్రమైన భూదాన్ పోచంపల్లికి దిల్‌సుఖ్‌నగర్ నుంచి రెండు టూరిజం బస్సులను నడపాలని కోరుతూ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, జిల్లా నాయకుడు మలిపెద్ది అంబరీష్‌రెడ్డిలు సోమవారం హైదరాబాద్‌లో రాష్ట్ర రోడ్డు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అదేవిధంగా ఉప్పల్ డిపో నుంచి వయా బీబీనగర్, పెద్దరావులపల్లి మీదుగా పోచంపల్లి వరకు, యాదగిరిగుట్ట డిపో బస్సును భువనగిరి, ముగ్దుంపల్లి, భట్టుగూడెం, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, పోచంపల్లి, కనుముకుల మీదుగా చౌటుప్పల్ వరకు బ స్సు సర్వీసులను నడపాలని వినతిపత్రంలో కోరారు.

పన్నులు వసూలు చేయాలి

మోత్కూరు : మార్చి 31వరకు ఇంటి పన్నులు, నల్లా బిల్లులు, ట్రేడ్ లైసెన్సులు వందశాతం వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ కె.సతీష్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మేనేజర్ ప్రభాకర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

మోత్కూరు : నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న మోత్కూరులోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్య తీసుకోవాలని కోరుతూ సోమవారం ఎంఈవో కార్యాలయంలో విద్యార్థుల రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, మహేష్, శ్రీనివాస్, అనిల్, జంపాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావికి చెందిన పంగ యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. జామచెట్లబావి, కొండాపురం గ్రామాల వాట్సాప్ గ్రూపు ఆధ్వర్యంలో సేకరించిన రూ.70,616 నగదును సోమవారం మృతుడి నిభార్య లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్, వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు బీసు భాషా, దబ్బెటి శ్రీనివాస్, బీసు నర్సింహ, రాంబాబు, గనగాని నగేష్ , మర్రి వెంకన్న, బొమ్మగాని భిక్షం, మరిపల్లి కిరణ్, బీసు మల్లేష్, దబ్బెటి సోంబాబు పాల్గొన్నారు.

డీసీపీకి వినతి

భువనగిరి : రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని సహాయోగ గోశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్య తీసుకోవాలని కోరుతూ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో సోమవారం డీసీపీ రాజేష్ చంద్రకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో భజరంగ్‌దళ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కోకల సందీప్, సుక్కల శ్రీశైలం, కోశాధికారి చామ రవీందర్, లీగల్‌సెల్ కన్వీనర్ వేణు,ప్రసాద్, భరత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



భువనగిరి : కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరి : కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక వినాయక చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్న రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేశ్, నాయకులు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, రవికుమార్, నర్సింహ, సలావుద్దీన్, శెట్టి బాలయ్య, వెంకట్‌నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ అడ్డగూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పూలపెల్లి సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్‌రెడ్డి, నాయకులు వల్లంభట్ల రవీందర్‌రావు, సురేష్, పవన్, పాండు, కప్పల రాజేష్, మారిశెట్టి మల్లేష్ పాల్గొన్నారు.